
శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 233 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శనివారం 15 నవంబర్ 2025



## ఎమ్మెల్యేల పంచాయితీలకు
# బాధ్యులెవరు

చంద్రబాబు నాయుడు ఇప్పుడు పదే పదే ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు

అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఎమ్మెల్యేలు సివిల్ తగాదాల్లో తలదూర్చడాన్ని తప్పుపడుతున్నారు.
ఇలా కూటమిలోని ప్రధాన పార్టీలకు చెందిన పెద్దలే పార్టీ గాడి తప్పినట్లు ఒప్పుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత వస్తే ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ ఎన్నికల్లో పనిచేయదు

ఖచ్చితంగా అది ప్రభుత్వంపైనే ప్రభావం చూపుతుంది

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పదే పదే ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఎమ్మెల్యేలు సివిల్ తగాదాల్లో తలదూర్చడాన్ని తప్పుపడుతున్నారు. ఇలా కూటమిలోని ప్రధాన పార్టీలకు చెందిన పెద్దలే పార్టీ గాడి తప్పినట్లు ఒప్పుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అయితే పక్కదారి పడుతున్న ఎమ్మెల్యేలను సెట్ చేయడానికే చంద్రబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఈ వ్యాఖ్యలు చేస్తుండవచ్చు. ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత వస్తే ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ ఎన్నికల్లో పనిచేయదు. ఖచ్చితంగా అది ప్రభుత్వంపైనే ప్రభావం చూపుతుంది. ఈ విషయం చంద్రబాబుకు తెలియంది కాదు. ఎమ్మెల్యేలు పనితీరు ఎంత ముఖ్యమో.. ప్రభుత్వంలో ఉన్న ముఖ్యుల పనితీరు కూడా అంతే ముఖ్యమన్నది మాత్రం గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఎన్నికలు జరిగి రెండేళ్లు దాటి పోయింది. ఇప్పుడు కూడా ప్రతిదీ గత ప్రభుత్వంపై నెపాన్ని మోపి కాలం గడిపేద్దామంటే కుదరని పని. అదే సమయంలో - మిగతా3లో



## మోదీ, నితీశ్‌పై ప్రజల నమ్మకానికి
# నిదర్శనం

బీహార్ ఎన్నికల ఫలితాలపై పవన్ కల్యాణ్ స్పందన
ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
మోదీకి పెరుగుతున్న ప్రజాదరణకు ఇది సంకేతమన్న సత్యకుమార్



**అమరావతి**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం దిశగా దూసుకెళుతుండటంపై ఆంధ్రప్రదేశ్ నుంచి స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్డీఏ కూటమికి అభినందనలు తెలుపుతూ, ఇది ప్రధాని మోదీ నాయకత్వానికి లభించిన మద్దతుగా అభివర్ణించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ... బీహార్ ప్రజలు ప్రధాని - మిగతా3లో



## "టైగర్ అభీ జిందా హై"

- తిరుగులేని విజయంతో విమర్శకుల నోళ్లు మూయించిన నితీశ్ కుమార్
- బీహార్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ ఘన విజయం దిశగా పయనం
- "టైగర్ అభి జిందా హై" నినాదాన్ని నిజం చేసిన ఫలితాల సరళి
- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజల పట్టం
- విమర్శలను తిప్పికొట్టి తన రాజకీయ పట్టు నిలుపుకున్న నితీశ్
- 'జంగిల్ రాజ్' నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించిన నేతగా చెరగని ముద్ర

## అభివృద్ధికి మార్గం
# పెట్టుబడులు

పరిశ్రమల కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్
సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా దేశాల నుంచి సదస్సుకు రావడం సంతోషం
వేగంగా అనుమతులిస్తాం...
అవసరమైన మేరకు భూములిస్తాం
సీఐఐ భాగస్వామ్య సదస్సు తొలి ప్లీనరీలో సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం**

పరిశ్రమల ఏర్పాటు కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉంచామని, మానవాళి సంక్షేమం కోసం అంతా కలిసి పని చేద్దామని దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే అభివద్ధికి మార్గమని స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు శుక్రవారం నిర్వహించిన ప్లీనరీ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే - మిగతా3లో



## బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ

- ప్రధాని మోదీ ట్వీట్
- ఎన్డీఏ విజయభేరి మోగించింది
- బిహార్‌లో ఎన్డీయే విజయం అపూర్వం, చరిత్రాత్మకం
- పతిపక్షాల అబద్దాలను మా కార్యకర్తలు తిప్పికొట్టారు.

## సంపద సృష్టిస్తేనే
## పేదరిక నిర్మూలన సాధ్యం

సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే ఏపీ ప్రభుత్వం ఆచరిస్తోంది
అభివృద్ధికి -సంక్షేమానికి సీఎం చంద్రబాబు రోల్ మోడల్
విశాఖ సీఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విశాఖపట్నం**

సంపద సృష్టిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. విశాఖలో శుక్రవారం ప్రారంభమైన 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోంది. అభివృద్ధికి – సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, - మిగతా3లో



## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం

- విశాఖలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికి మేలు చేస్తుందన్న పీయూష్ గోయల్
- విశాఖ సీఐఐ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబు
- పెట్టుబడులకు భారత్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్న చంద్రబాబు
- తూర్పు తీరంలో ఏపీ ఒక ముఖద్వారం లాంటిదని ముఖ్యమంత్రి వ్యాఖ్య
- తమది డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వమన్న మంత్రి నారా లోకేశ్
- సాంకేతికత, విశ్వాసం, సామర్థ్యంపైనే భారత్ దృష్టి సారించిందని గోయల్ వెల్లడి

# 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్





**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):**

జంగారెడ్డిగూడెం పట్టణంలో 14 వ తారీకు నుంచి 20వ తారీకు వరకు జరగనున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించి గ్రంథాలయ నూతన అభివృద్ధి కమిటీ ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం. వారోత్సవాల్లో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పాల్గొని జవహర్ లాల్ నెహ్రూ, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ ల చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులుగా మీరు నిత్యం గ్రంథాలయానికి వెళ్తూ విజ్ఞానం పెంచుకోవాలని, ఒక గ్రంథాలయం దగ్గరికి వస్తే నమ్మకమైన మేధోభరితమైన సమాచారం పుస్తకాల్లోనూ పత్రికల్లోనూ లభ్యం అవుతుందని,విజ్ఞానం పెంచుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు. యువతరం అంతర్జాల మాయలో పడి (ఫోన్) జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, బాబాసాహెబ్ అంబేద్కర్ గ్రంథాలయాలలో పుస్తకాలు చదివి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ప్రసిద్ధి పొందాడని అలా అందరూ ఆయన అడుగుజాడల్లో చదువుకొని గొప్పవాళ్లు కావాలని ఆశిస్తున్నానన్నారు. విజ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదు అది చదువుకున్న వారికి మాత్రమే సొంతమని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# "టైగర్ అభీ జిందా హై"



బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముందు పాట్నాలోని జనతాదళ్ (యునైటెడ్) కార్యాలయం వెలుపల వెలసిన ఓ భారీ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. "టైగర్ అభీ జిందా హై" (పులి ఇంకా బతికే ఉంది) అన్నదే దాని సారాంశం. శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రారంభమై, ఫలితాల సరళి వెలువడుతున్న కొద్దీ ఆ నినాదం కేవలం ప్రచారం కోసం కాదని, బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చెక్కుచెదరని శక్తికి నిదర్శనమని స్పష్టమవుతోంది. ఎన్నికల సంఘం వెల్లడిస్తున్న ట్రెండ్స్ ప్రకారం, ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. మొత్తం 243 స్థానాలున్న అసెంబ్లీలో, మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీఏ మధ్యాహ్నం 2:30 గంటల సమయానికే 200కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది. ఈ భారీ ఆధిక్యం కేవలం కూటమి లెక్కలనే కాకుండా, బీహార్‌లో ఎన్డీఏకు నితీశ్ కుమారే అసలైన గుర్తింపు అనే వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది.

**'జంగిల్ రాజ్' నుంచి సుపరిపాలన వైపు..**

1951లో పాట్నా జిల్లాలోని భక్తియార్‌పూర్‌లో ఓ సాధారణ కుటుంబంలో నితీశ్ కుమార్ జన్మించారు. ఆయన తండ్రి కవిరాజ్ రామ్ లఖన్ సింగ్ ఆయుర్వేద వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు. బిహార్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ప్రస్తుతం ఎన్ఐటీ పాట్నా) నుంచి ఇంజినీరింగ్ పట్టా పొందిన ఆయన, జేపీ ఉద్యమం స్ఫూర్తితో సోషలిస్టు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రిగా పలు శాఖలు నిర్వహించి, చివరకు బిహార్ ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారు. నితీశ్ పాలన గురించి చెప్పాలంటే, 2005కు ముందు రాష్ట్రాన్ని పట్టిపీడించిన 'జంగిల్ రాజ్'ను ప్రస్తావించాల్సిందే. లాలూ ప్రసాద్ యాదవ్ పాలనలో (1990–2005) బీహార్ అరాచకానికి, కుల ఘర్షణలకు, రాజకీయ నేరాలకు కేంద్రంగా మారింది. "భూరాబల్ సాఫ్ కరో" (భూమిహార్, రాజ్‌పుత్, బ్రాహ్మణ, లాలా అనే నాలుగు అగ్ర కులాలను తుడిచిపెట్టండి) వంటి నినాదాలు ఆ కాలంలోనే పుట్టుకొచ్చాయి. అలాంటి భయానక వాతావరణం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, శాంతిభద్రతలను నెలకొల్పిన ఘనత నితీశ్‌కే దక్కుతుందని విశ్లేషకులు చెబుతారు.

**విమర్శలను తట్టుకుని..**

"శారీరకంగా అలసిపోయారు, మానసికంగా రిటైర్ అయ్యారు" అంటూ జన్ సూరజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి వారు నితీశ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన బీజేపీకి కేవలం ఒక 'మాస్క్'గా మిగిలిపోయారని ఆరోపించారు. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆ విమర్శలను పటాపంచలు చేశాయి. మహిళలు రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనడం (తొలి దశలో 69%, రెండో దశలో 74%), ఈబీసీ/మహాదళితుల వంటి బలమైన సామాజిక వర్గాలు ఆయన వెంటే నిలవడం నితీశ్ గెలుపులో కీలక పాత్ర పోషించాయి. 2016లో సంపూర్ణ మద్యపాన నిషేధం, మహిళా విద్యకు ప్రోత్సాహం, రహదారుల నిర్మాణం, గ్రామీణ సేవలు, సంక్షేమ పథకాలు వంటివి ఆయన పాలనకు బలాన్నిచ్చాయి. తన రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. బీజేపీతో పొత్తు, ఆ తర్వాత విడిపోవడం, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితమవడం వంటివి ఆయనకు ఎదురుదెబ్బలే. అయినా తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ నిలదొక్కుకుని రికార్డు స్థాయిలో 9వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో జేడీ(యూ) కన్నా బీజేపీ ఎక్కువ స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇది కూటమిలో బీజేపీ 'పెద్దన్న' పాత్ర పోషిస్తోందనడానికి సంకేతం. అయినప్పటికీ, బిహార్‌లో ఎన్డీఏ విజయానికి నితీశ్ కుమారే చోదకశక్తి అని, ఆ కూటమికి ఆయనే మస్కట్ అని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

# మహిళలే 'కింగ్ మేకర్స్'

ఎంతో ఉత్కంఠ మధ్య కొనసాగుతున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతోంది. ప్రస్తుత ట్రెండ్స్ ఫలితాల్లోకి మారితే, నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఎన్డీయే అధికారికంగా సీఎం అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించనప్పటికీ, నాయకులు ఆయనే సీఎం అని గట్టిగా నమ్ముతున్నారు. అయితే ఎన్డీయే విజయభేరి వెనుక రహస్యం ఏంటి అనేది చర్చనీయాంశంగా మారింది. నవంబర్ 14న జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల లెక్కింపులో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ మెజారిటీ మార్కును దాటింది, ఎగ్జిట్ పోల్స్ అంచనాలకనుగుణంగా నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజలు మొగ్గు చూపారు. కాంగ్రెస్-ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌కు ఘోర పరాభవం తప్పలేదు. బిహార్ సీఎంకోసం తేజస్వి కలలు కల్లలయ్యాయ.

**రికార్డ్ ఓటింగ్**

బిహార్ ఈసారి ఓటింగ్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ సారి నమోదైన రికార్డ్ఓటింగ్‌ను ఎన్డీయే విజయానికి మార్గం సుగమం చేసింది. 60 శాతం అధిక పోలింగ్ శాతం ఉంది. చిన్న పోలింగ్ కేంద్రాలు, సవరించిన ఎన్నికల జాబితా యాక్సెస్ ఓటింగ్ శాతాన్ని పెంచిందంటున్నారు అధికారులు. అలాగే ముఖ్యంగా బలమైన స్థానిక సంబంధాలు ఉన్న అభ్యర్థుల ఎంపిక కూడా అధిక ఓటింగ్‌కు కారణమని భావిస్తున్నారు.

**మహిళా సంక్షేమం, యువకులు**

మహిళలు యువ ఓటర్ల బలమైన భాగస్వామ్యం కీలక ఫలితాలను నిర్ణయించడంలో కీలకమైనదని, ఇదే రాబోయేప్రభుత్వ విధాన ప్రాధాన్యతలను రూపొందిస్తుందని విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా 'దశజారీ' ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గర్ యోజన పథకం ప్రకటించిన తర్వాత మహిళలు భారీ సంఖ్యలో ఓటు వేశారు. వివిధ ప్రాంతాలలో పురుషుల కంటే మహిళల ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. పురుషుల కంటే 5 లక్షల మంది మహిళలు ఓటు వేయడంరికార్డు స్థాయిలో ఓటింగ్‌కు దారితీసింది.

మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.4 కోట్ల మహిళలకు రూ. 10,000 నగదు, ఉచిత సైకిల్ పథకం, పంచాయతీల్లో 50శాతం రిజర్వేషన్, ప్రభుత్వ ఉద్యోగాల్లో 35శాతం రిజర్వేషన్, ఉచిత విద్యుత్ లాంటి వాటితోపాటు, మహిళా సంక్షేమ పథకాల కింద రూ.2 లక్షల సాయం లాంటి హామీలు భారీ ప్రభావాన్ని చూపాయని అంచనా. అలాగే కుల సమీకరణాల్లో ఎన్డీయే ఆధిపత్యాన్ని చాటుకుంది. అగ్ర కులాలలో 10శాతం కుష్వాహాలలో 4శాతంకంటే ఎక్కువ, పాశ్వాన్లలో 5శాతం కంటే ఎక్కువ, ముసాహర్లలో 3శాతం కంటే ఎక్కువ,మల్లాలలో 2.6శాతం వంటి విభిన్న వర్గాల మద్దతును కూడగట్టింది.

**ఎస్ఐఆర్ వివాదం**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాలపై గందరగోళం, సామూహిక తొలగింపు ఆరోపణలు ఉన్నప్పటికీ, చాలా ప్రాంతాలలో రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం, సజావుగా జరిగిన ఓటింగ్ ఈ ప్రభావ పెద్దగా లేదని తెలిపింది. అలాగు కేంద్రం బిహార్‌కు కేటాయించిన 1.62 లక్షల కోట్ల అభివృద్ధి ప్యాకేజీలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, మౌలిక సదుపాయాల మెరుగుదల లాంటివాటిని బాగా ప్రచారంలో పెట్టుకోవడంతో ఇది బాగా కలిసి వచ్చింది.

**'మోదీ హనుమాన్' చిరాగ్**

చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని రామ్ విలాస్ పార్టీ 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద సంచలనంగా చెప్పవచ్చు. 2020లో కేవలం ఒక సీటు మాత్రమే గెలుచుకుని ఒకప్పుడు రద్దైన ఆపార్టీ, అనూహ్యంగా ఈఎన్నికల్లో పుంజుకుంది. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం 22 సీట్లలో ఆధిక్యంలో ఉంది.

**మోదీ మ్యాజిక్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చార్మ్, చాణక్యం అప్రతిహతంగా కొనసాగుతోంది. అసాధారణమైన 2024 లోక్‌సభ ఎన్నికలు మొదలు హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలను కైవసం చేసుకునే మోదీ హవా ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇపుడు బిహార్ మరో ప్రధాన విజయంగా మారనుంది. **ఫోనిక్స్ సీఎం నితీశ్ రాజకీయాలు**

సంక్షేమం ఈ ఎన్నికలను నిర్వచించింది. ఓటర్లు తాజా వాగ్దానాల కంటే వారు ఇప్పటికే అనుభవించిన పథకాలను – రుణ బదిలీలు, పెన్షన్లు, మహిళా కేంద్రీకృత మద్దతు లాంటి పథకాలు వారిని మెప్పించాయి. సంక్షేమ విశ్వసనీయత, స్థిరమైన ప్రభుత్వంగా నితీష్ ప్రభుత్వాన్ని విశ్వసించడంతో ప్రభుత్వ వ్యతిరేకత బలహీనపడి, విజయభేరీ దిశగా నడిపించింది. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ఒక విధంగా లిట్మస్ పరీక్ష. అయితే, గత 20 సంవత్సరాలుగా ప్రతి బిహార్ ఎన్నికలలోనూ నితీష్ కుమార్ శాశ్వత ప్రజాదరణ స్పష్టమైన అభివృద్ధి ,సమ్మిళిత వృద్ధిపై ఆయన దృష్టి ఫలించింది. నితీష్ పాలనా శైలి రెండు దశాబ్దాలకు పైగా అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సహాయపడింది. అభివృద్ధి, కలుపుగోలుతనం ఆయనను బీహార్ రాజకీయాల్లో ఒక బలీయమైన శక్తిగా మార్చింది.

## బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ

ఢిల్లీ: బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. ఎన్డీఏ విజయభేరి మోగించింది. బిహార్‌లో ఎన్డీయే విజయం అపూర్వం, చరిత్రాత్మకం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. విజయంతో ఆశీర్వదించిన బిహార్ ప్రజలకు కృతజ్ఞతలు అంటూ ఎక్స్ వేదికగా తెలిపారు. "ప్రతిపక్షాల అబద్ధాలను మా కార్యకర్తలు తిప్పికొట్టారు. బిహార్ అభివృద్ధి, సాంస్కృతికగుర్తింపునకు కృషి చేస్తాం. బిహార్ తీర్పు నూతన సంకల్పంతో పనిచేయడానికి శక్తినిచ్చింది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. బిహార్‌లో ఎన్డీఏ సునామీ సృష్టించింది. 200 స్థానాలకు పైగా ఎన్డీఏ అభ్యర్థులు లీడింగ్‌లో కొనసాగుతున్నారు. ఇవాళ ఢిల్లీలో బీజేపీ ఆఫీస్‌కు ప్రధాని మోదీ రానున్నారు.

## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం




బలమైన ఆర్థిక బంధాలను ఏర్పరుచుకుంటున్న తరుణంలో భారత్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రపంచ దేశాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉమ్మడి శ్రేయస్సుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ, నూతన భౌగోళిక-ఆర్థిక క్రమంలో భారత్ తనదైన శైలిలో ముందుకు సాగుతోందని తెలిపారు. సాంకేతికత ద్వారా శ్రేయస్సు, నైతికత ద్వారా విశ్వాసం, సామర్థ్యం ద్వారా వాణిజ్యం అనే మూడు సూత్రాలతో ప్రగతి పథంలో పయనిస్తోందని వివరించారు. అంతర్జాతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఆయన మూడు కీలక సిఫార్సులను ప్రతిపాదించారు. ద్వైపాక్షిక పెట్టుబడులను సులభతరం చేయడం, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర విశ్వాసాన్ని నిర్మించి, నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ప్రగతి గాథ విశ్వాసం, పారదర్శకత, ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి అనే స్తంభాలపై నిర్మితమైందని గోయల్ కొనియాడారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందుతూ, ప్రతి పౌరుడు ఉన్నత జీవన ప్రమాణాలను పొందేలా, భారత్‌ను ఒక అభివృద్ధి చెందిన, సంపన్న దేశంగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దార్శనిక నాయకత్వం కింద విశాఖ పట్నం గొప్ప వారసత్వం, ఆధునిక ఆవిష్కరణలతో కూడిన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా అవతరించిందని, ఇది భారతదేశ వృద్ధి కథను ప్రపంచంతో అనుసంధానిస్తోందని ప్రశంసించారు. పారదర్శక పాలన, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ప్రోత్సహించే విధానాల ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, దార్శనిక నాయకత్వం, ప్రజాస్వామ్య బలం కారణంగా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని అన్నారు. వ్యూహాత్మక తీరప్రాంతం, సులభతర వాణిజ్యంలో నిరూపితమైన ట్రాక్ రికార్డుతో ఆంధ్రప్రదేశ్, భారతదేశ తూర్పు తీరంలో ఒక ముఖద్వారంగా (గేట్‌వే) నిలుస్తోందని అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానం నుంచి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్న ఈ ప్రయాణంలో, దేశ అప్రతిహత వృద్ధిని, శ్రేయస్సు వాగ్దానాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడానికి బలమైన కారణం ఉందని అన్నారు. "మేము డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వాన్ని అందిస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. తాము ఒక ప్రాజెక్టుకు కట్టుబడితే, అది తమ ఉమ్మడి లక్ష్యంగా మారుతుందని, దానిని సంకల్పంతో ముందుకు తీసుకెళతామని ఆయన హామీ ఇచ్చారు. వ్యాపారాలు కేవలం విజయవంతం కావడమే కాకుండా, వృద్ధి చెందేలా చూసేందుకు అవసరమైన సంస్కరణలను అమలు చేయడానికి కేంద్రంతో కలిసి పనిచేయడానికి తాము పూర్తి సిద్ధంగా ఉన్నామని పెట్టుబడిదారులకు ఆయన భరోసా ఇచ్చారు.

## ఫ్లిప్‌కార్ట్‌కు నకిలీ కస్టమర్లు టోపీ..
## రూ.1.6 కోట్ల విలువైన 332 ఫోన్లు చోరీ



**తిరువనంతపురం:** ఫ్లిప్‌కార్ట్‌ను నకిలీ కస్టమర్లు మోసగించారు. రూ.1.6 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు చోరీ చేశారు. ఈ మోసాన్ని గ్రహించిన ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ ఏడాది ఆగస్ట్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య నకిలీ చిరునామాలు, వేర్వేరు మొబైల్ నంబర్ల నుంచి రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్‌లో నిందితులు ఆర్డర్ చేశారు. ఖరీదైన ఆపిల్ ఐఫోన్, శామ్‌సంగ్ గెలాక్సీ, వివో, ఐక్యూవోవో మోడల్స్ ఇందులో ఉన్నాయి. కాగా, ఎర్నాకుళం జిల్లాలోని కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళలోని ఫ్లిప్‌కార్ట్ డెలివరీ హబ్స్ నుంచి 332 మొబైల్ ఫోన్స్ డెలివరీ అయ్యాయి. కంజూర్ హబ్ నుంచి రూ. 18.14 లక్షల విలువైన 38 ఫోన్లు, కురుప్పంపడి హబ్ నుంచి రూ. 40.97 లక్షల విలువైన 87 ఫోన్లు, మెక్కడ్ హబ్ నుంచి రూ. 48.66 లక్షల విలువైన 101 ఫోన్లు, మువట్టుపుళ హబ్ నుంచి రూ. 53.41 లక్షల విలువైన 106 ఫోన్ ఆర్డర్లు వచ్చాయి. అయితే డెలివరీ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఆ మొబైల్ ఫోన్స్ అన్ని మాయమయ్యాయి. మరోవైపు ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈ మోసాన్ని గ్రహించారు. రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్స్ మిస్సింగ్‌పై ఎర్నాకుళం రూరల్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళ ఫ్లిప్‌కార్ట్ హబ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సిద్ధిక్ కే అలియార్, జాస్సిమ్ దిలీప్, హరిస్ పీఏ, మహిన్ నౌషాద్‌లపై పోలీసులు చీటింగ్, ఫోర్జరీ, ఐటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మోసంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# పారిజాతగిరి ధర్మకర్తల చైర్మన్ పీఠం దక్కించుకున్నా అల్లూరి రామకృష్ణ





**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాలయ ధర్మాదాయ శాఖ,ఆంధ్రప్రదేశ్ చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాసు, నూతనధర్మకర్తల మండలి 12 సభ్యులును తోలుతదేవాదాయ ధర్మదాయ శాఖ విజయవాడ గొల్లపూడి కమిషరేన్ ఉత్వరులు ప్రకారం 11సభ్యులు –12వ ఎక్స్ అఫీషియల్ ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు ప్రమాణం చేయించారు,అల్లూరి రామకృష్ణ, పేరు ప్రదిపాదించగా, కొప్పుల నాగ సురేంద్ర, శ్రీమతి వడిగల లోవ కుమారి మరియు 11సభ్యులు ఏకగ్రీవంగా బలపరచి ఆమోదం తెలిపిన్నారు. కార్య నిర్వహణ అధికారి,సభ్యులు తో సంతకాలు చేయించుకున్నారు.1,అల్లూరి రామకృష్ణ చైర్మన్ 2, కన్నా కృష్ణ ధర్మకర్త 3, ఆరేపల్లి నాని ధర్మకర్త 4,కొప్పుల నాగ సురేంద్ర ధర్మకర్త 5,అన్నప్రగడ వీర రాఘవులు ధర్మకర్త 6, మాదిగిని ప్రియాంక ధర్మకర్త 7,ముప్పిడి భాను ధర్మకర్త 8,సత్యవాడ దివ్య ప్రసన్న ధర్మకర్త 9,దండు భవాని వెంకటలక్ష్మి ధర్మకర్త 10 వడిగలలోవ కుమారి,11, మడ్డి ప్రసాద్ ధర్మకర్త 12,నల్లూరి రవికుమార్ ఆచార్యులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతి రాజు,అభిన దత్తాత్రేయ ఈల్ల రామ్మోహన్రావు, దండు ధనరాజు, కర్పూరం జనార్ధన్,పరిమి సత్తిపండు, తదితరులు పాల్గొన్నారనీ అని ఆలయ కార్య నిర్వహణ అధికారీ శ్రీనివాస్ తెలియజేశారు...

# ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో బాలల దినోత్సవం వేడుకలు

**బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):**

బాలల దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్నంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టల్స్ లో ఈరోజు వ్యాసరచన ,డ్రాయింగ్ పోటీలు డాక్టర్ దొప్పలపూడి మల్లికార్జునరావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది,డాక్టర్ దొప్పలపూడి మల్లికార్జున రావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్నంలోని లిఎస్టీ బాలికలు, బిసి బాలుర ఎస్సీ బాలికల హాస్టల్ లో వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది., వీరికి ఆదివారం నాడు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా,డాక్టర్ దొప్పలపూడి మల్లికార్జున రావు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా పేద పిల్లలు చదువుకునే హాస్టల్ లో వారిని ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు అలాగే ప్రైవేటు విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు పెట్టి పిల్లలను బలవంతంగా చదివిస్తున్నారని, అలా కాకుండా బాపట్ల పట్టణంలో పేదల డాక్టర్ గా పేరు ఉన్న డాక్టర్ దోప్పలపూడి మల్లికార్జున రావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని ఉద్దేశంతో మానసిక ఉల్లాసం కలిగించడం కోసం ఇటువంటి బహుముఖ కార్యక్రమాలు



నిర్వహించటం జరుగుతుందని అన్నారు ,అలాగే భవిష్యత్తులో కూడా ఈ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో పేద విద్యార్థులను చదువులో ప్రోత్సహించే విధంగా, సమాజంలో ఉన్న పేదలకు సహాయ సహకారాలు చేసే విధంగా కృషి చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ దొప్పలపూడి మల్లికార్జునరావు విజ్ఞాన కేంద్రం బాధ్యులు టి కృష్ణమోహన్, పి కొండయ్య, టి సుభాషిణీ, రవికిరణ్ స్పందన లు పాల్గొన్నారు,

# సిల్వర్ వోక్స్ ఇంటర్నేషనల్ స్కూల్, ముఖ్య అతిథులుగా పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే పోలవరం ఎమ్మెల్యే





**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):**

జంగారెడ్డిగూడెంలో సిల్వర్ వోక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న చింతలపూడి సొంగా రోషన్ కుమార్, మరియు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, పాల్గొని ముందుగా ప్లే గ్రౌండ్ రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం క్రికెట్ గ్రౌండ్ మరియు వాలీబాల్ గ్రౌండ్ రిబ్బన్ కటింగ్ చేసి, జ్యోతి ప్రజ్ఞాన చేయడం జరిగింది. అనంతరం పోలవరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు విద్యపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం చింతలపూడి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులకు విద్యపై అనేక సూచనలు ఇవ్వడం జరిగింది అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు స్కూలు యాజమాన్యానికి తగినటువంటి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ వైయస్సార్సీపి జెట్టి గురునాధరావు,జడ్పిటిసి పోల్నటీ బాబ్జి, తెలుగుదేశం పార్టీ,పెనుమర్తి రామ్ కుమార్, బిజెపి నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కరాటం సాయి, నాయుడు శ్రీనివాస్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది మరియు స్కూల్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

**దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):**

ప్రకాశం జిల్లా దోర్నాల మండలంఈ రోజు పెద్ద చామ చెంచు తండా నందు ఏ సీఎం 5% దోమల మందు పిచ్చికారి చేయడం, మరియు దోమలు కుట్టకుండా తీసుకొనవ లసిన జాగ్రత్తలు గురించి, మరియు నులిపురుగులు వలన రక్తాహీనత సంభావిస్తుందని, పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత శుభ్రత పాటించాలని డాక్టర్ యాగ్నిక్ తె లియసేసారు, సి హెచ్ ఓ, హబీబ్ ఖాన్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తీసుకొనవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటించాలని, ఆకుకూరలు, పాలు తీసుకోవాలని, ఐరన్ టాబ్లెట్లు,, మునగ ఆకు వాడకం వలన రక్తహీనత రాకుండా ఉంటుందన్నారు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇజ్రాయెల్ మాట్లాడుతూ, దోమలు కుట్టకుండా దోమతె రలు వాడాలని, నీరు నిలువ ఉండకుండా చూడాలని, ప్రతి శు క్రవారం పాత్ర లు శుభ్రం చేసుకోవాలని, టైర్లు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు లేకుండా చూడాలని, జ్వరాలు వచ్చిన వెంటనే పి హెచ్ సి కీ వెళ్లాలని తెలియ జేశారు, ఈ కార్యక్రమం లో, ఎం పి హెచ్ ఎ, వెంకటేశ్వ



రరెడ్డి, అంగన్వాడీ కార్యకర్త గూడెం ప్రజలు పాల్గొన్నారు

## బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీసీ నాయకులు ఉప్పాల మురళి గౌడ్

**బాపట్ల(శుభోదయం న్యూస్):**



బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ నేటి బాలలే రేపటి పౌరులని మురళి గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో చదువుకునే పిల్లల బాధ్యతలు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో వారి జాగ్రత్తలు బాధ్యతలు ఉండవలసిన అవసరం ఉందని, అదేవిధంగా కొంతమంది పిల్లలు తెలిసి తెలియక బళ్ళు నడిపి యాక్సిడెంట్లు అయి తల్లిదండ్రులను బాధలు పెట్టే పరిస్థితులు ఉన్నాయని, ఇటువంటి వారిని లైసెన్సులు లేకుండా బండ్లు నడిపే వారిని మంచి బాటలో పెట్టే ప్రయత్నం పోలీసు వారు కూడా చేస్తారని, అటువంటి విషయాల్లో తల్లిదండ్రులు ఏమాత్రం సపోర్టు చేయకూడదని ఈరోజు బాలలే రేపు సమాజాన్ని తీర్చిదిద్దే పౌరుల్లాగా ఎదగాలని, తల్లిదండ్రులకు ఏమాత్రం బాధ కలిగియకుండా ఉండి ఒక మంచి బాలు లాగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ బీసీ నాయకులు

## నిబంధన విరుద్ధంగా నడుస్తున్న 36 పాఠశాల బస్సులపై రవాణా శాఖ కేసులు

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 36 పాఠశాల బస్సులపై కేసులు నమోదు చేశామని ఏలూరు జిల్లా ఉపరవణ కమిషనర్ షేక్ కరీం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు నగరంలోనే కాకుండా నూజివీడు జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాలలో పాఠశాల బస్సుల పై శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు రవాణా శాఖ అధికారులతో పాటు పోలీసు అధికారులు కూడా సంయుక్తంగా పాల్గొన్నారు ఏలూరు నగరంలోని ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు 3 టౌన్ సిఐ కోటేశ్వరరావు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నగరంలో పాఠశాల బస్సులపై స్పెషల్ డ్రైవర్ నిర్వహించారు. అందులో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 36 బస్సులపై రవాణాశాఖ అధికారులు కేసులు నమోదు చేశారు ఈ కేసుల ద్వారా ఐదు లక్షల 14,400 రూపాయలను బస్సులకు అపరాధ రుసుము విధించారు

## సంపద సృష్టిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యం

-మొదటిపేజీ తరువాయి




పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం, రాష్ట్ర అభివద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. ఇ%-%గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయి. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అని అందరికీ పిలుపునిస్తున్నాను. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివద్ధి సాధించాలనేది భారత్ నినాదం అని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

## మోదీ, నితీశ్‌పై ప్రజల నమ్మకానికి నిదర్శనం

-మొదటిపేజీ తరువాయి

నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై మరోసారి తమ విశ్వాసాన్ని చాటారని అన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలనకే ప్రజలు పట్టం కట్టారని, ఈ అపూర్వ తీర్పు దేశం ఎలాంటి పాలన కోరుకుంటోందో స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నింటికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు, మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ ఫలితాలు దేశ రాజకీయ గతిని సూచిస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు బలమైన మద్దతు ప్రకటించారని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే బీహార్‌లోనూ 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేశారని ఆయన గుర్తుచేశారు.

# చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నపిల్లలకు స్వెటర్స్ పంచిన టీడీపీ సీనియర్ నాయకుడు మరియప్ప

కనేకల్ మండల, విలేకరి మాల్యం కిరణ్ కుమార్ (శుభోదయం న్యూస్):



నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని తెలుగుదేశం నాయకులు మరియప్ప పేర్కొన్నారు,జాతీయ బాలల దినోత్సవం భారతదేశపు మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు మరియు మరియప్ప పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండలం పరిధిలో కనేకల్ క్రాస్ ఆర్ డి టి బాలల నిర్వహించిన బాలల దినోత్సవం వేడుకలు పుష్కరించుకొని సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేత కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరియప్ప మాట్లాడుతూ ప్రతి చిన్నారి కలను గౌరవించి వారి భవిష్యత్తు సురక్షితం చేయడం మనందరి బాధ్యత పిల్లల హృదయంలో ఉన్న స్వచ్ఛత, ఆశ, సృజన శక్తి మనందరికీ ప్రేరణ అన్నారు.అందుకే బాలల దినోత్సవం రోజునే కాదు, ప్రతి రోజూ పిల్లల మనసు దెబ్బతినకుండా వారి కలలను చిగురించేందుకు మనందరం కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును ఆర్డిటి పిల్లల మధ్యన బాలల దినోత్సవంగా జరుపుకుంటానని అన్నారు. ఈ రోజు ప్రత్యేకంగా గుర్తిస్తూ ఆయన చిన్నారులపై చూపిన ప్రేమకూ గౌరవానికి ఇది ప్రతీక అని తెలిపారు. పిల్లలు దేశ భవిష్యత్తు కు నమ్మకంతో, వారికి ప్రేమ, సంరక్షణ, విద్యపై నెహ్రూ చూపిన శ్రద్ధ చాచా నెహ్రూ'అనే పేరు సంపాదించారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మరియప్ప తెలుగుదేశం నాయకులు చిన్నపిల్లలకు స్వెటర్స్ ను పంచారు. అలాగే చిన్న పిల్లలకు భోజన వసతి కూడా కల్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మరియు మరియప్ప కుటుంబ ఫ్యామిలీ ఆర్ డి టి సంస్థ టీచర్స్ వారు పాల్గొన్నారు.

## భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి వేడుకలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్) :



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం : భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకను మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో వినాయకుని ఆలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ, నెహ్రూ విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర పోరాటంలో నెహ్రూ చేసిన పోరాటాన్ని బలుసు నాగేశ్వరరావు వివరించారు. మహాత్మా గాంధీ, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పొన్న రామచంద్రరావు, మండల పార్టీ అధ్యక్షుడు దారం సత్తిరాజు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దుకూరి బుచ్చిరాజు, సీనియర్ నాయకులు పాలి శ్రీనివాస్, రిక్షా కార్మికులు, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారినణి పేరుకు బదులుగా వెటర్నరీ సర్జన్

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ 58వ జాతీయ గ్రంథాలయ వారు ఉత్సవాలలో సందర్భంగా, కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, ఆదేశాల మేరకు సి.బెళగల్ గ్రంథాలయ లైబ్రేరియన్ వెంకటరమణ గ్రంథాలయ వారోత్సవాలును పశువైద్యాధికారిణి డాక్టర్ వి .శృతి కీర్తి మరియు టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ ప్రారంభించారు, అనంతరం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి నీనిర్వహించారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుల కి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుల కి, ప్రైవేట్ పాఠశాల ప్రధానో పాధ్యాయుల కి, 14.11.25. నుండి 20.11.25 వరకు, జరుగు గ్రంథాలయ వారోత్సవాలకు, విద్యార్థినీ విద్యార్థులను, పంపాలని, గ్రంథాలయాల కు వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడలు మరియు క్విజ్. పోటీలు నిర్వహించబడతాయి. గ్రామ ప్రజలు, పాఠకులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాను. ఇందులో విజేతలకు, ముగింపు సభ రోజు, అనగా, 20.11.2025 వ తేదీన బహుమతి ప్రధానం చేయబడును అని లైబ్రేరియన్ వెంకటరమణ తెలియజేసారు.

# ప్రజల కోసం ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెం లో ప్రజాదర్బార్

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):




యర్రగొండపాలెంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి పర్యావేక్షణలో జరిగింది. ప్రజాసమస్యల మీద వాటి పరిష్కారాలమీద ఎరిక్షన్ బాబు ఫోకస్ పెడుతున్నట్లు తెలుస్తుంది కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి ఎరిక్షన్ బాబు అన్ని శాఖలకు చెందిన అధికారులను సమన్వయపరిచి నియోజక వర్గంలోని ఐదుమండలాలలో ప్రజాదర్భార్ నిర్వహించిన విషయం విదితమే అయితే ఈసారి స్వయంగా ఆయనే పార్టీని సమన్వయపరుస్తూ పార్టీ అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ప్రజాదర్భారును నిర్వహించారు ,, ఈ ప్రజాదర్భారులో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని అర్జీల రూపంలో స్వీకరించి తక్షణ పరిష్కారానికి చరవాణి ద్వారా అధికారులతో చర్చించి అర్జీ దారుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు., ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన చాలామంది ప్రజలు తమ సమస్య పరిష్కారం దిశగా సద్వినియోగం చేసుకున్నారు అయితే రాభోయే స్దానిక సంస్దల ఎన్నికలను ద్రుష్టిలో ఉంచుకొని పార్టీ కార్యాక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకు పోయే ఎత్తుగడలో భాగంగా ఈ ప్రజాదర్భారు నిర్వహిస్తున్నట్లు పార్టీలోని కొందరు చర్చించు కుంటున్నారు ,...ఈ కార్యాక్రమంలో మండల అభివ్రుద్ధి అధికారి బండారు శ్రీనీవాసులు యర్రగొండపాలెం పంచాయితీ కార్యాదర్శి పోట్ల రామసుబ్బయ్య యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లిఖార్జున ,జిల్లా తెలుగు యువత విభాగపు నాయకులు వేగినాటి శ్రీనీవాస్ , కాపు నాయకులు తోటా మహేశ్ నాయుడు , ముస్లీ మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గోన్నారు

## ఈతముక్కలలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం

కొత్తపట్నం, (శుభోదయం న్యూస్):

కొత్తపట్నం మండలం ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టీబి అలర్ట్ ఇండియా అనేస్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 60 సంవత్సరాల దాటిన వారికి మరియు ధూమపానం, మద్యపానం అలవాట్లు వున్న వారు, దీర్ఘకాలిక దగ్గు మరియు నెమ్ము వున్న వారికి మడనూరు గ్రామంలో ఆయుష్మాన్ ఆర్యోగ మందిర్ లో ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ డాక్టర్. నవ్యారెడ్డి ఎక్రే లను ప్రారంభించింది. ఈ సందర్భంగా డాక్టర్ .నవ్యారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్షయవ్యాధి మన దేశంలో పూర్తిగా నిర్మూలన చేయడానికి ఇప్పటికే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తుంది.దానిలో భాగంగా 60 సంవత్సరాల వయసులో పై బడిన వారికి వ్యాధి నిరోధక శక్తి తక్కువ వుంటుంది కనుక అటువంటి వారికి క్షయవ్యాధి గురై అవకాశం వుంటుంది. దానిని ఎక్రే ద్వారా క్షయవ్యాధి గుర్తించి వారికి చికిత్స చేయడం జరుగుతుంది. ధూమపానం ,మద్యపానం ఎక్కువ త్రాగే వారికి ఈ క్షయవ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. అందువలన ఈ అవకాశం మన ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు మూడు రోజులు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మూడు రోజులు అవకాశాన్ని ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో మా వైద్య సిబ్బంది ఏ రోజు ఏ గ్రామానికి వస్తుంది అనే విషయాన్ని ఇప్పటికే అ గ్రామాలలో ప్రచారం చేయటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎం పి హెచ్ ఎస్ నాగేశ్వరరావు,అజితకుమారి. టీబి అలర్ట్ ఇండియా పీల్డ్ కో ఆర్డినేటర్ అంకయ్య, ఎక్రే టెక్నిషియన్ -అల్లీషా చంద్రమౌళి ,కిరణ్ కుమార్ విజయశాంతి, ఏఎన్ఎం సరోజని, ఆశా వర్కర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రత తోనే సుస్థిరాభివృద్ధి ...ఎంపీడీవో రామచంద్రారెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):





గ్రామాలలో పచ్చదనం ,పరిశుభ్రతతోనే ప్రజలకు స్థిర అభివృద్ధి కలుగుతుందని ఎంపీడీవో రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సభా భవనం లో మండలంలోని ఎస్ హెచ్ జి నెంబర్స్ మరియు వి ఏ ఓస్ లకు ఎంపీడీవో ఆధ్వర్యంలో దీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రారెడ్డి మాటా ్లడుతూ సుస్థిరత అభివృద్ధికి మంచి ఆదాయ వనరులకు గ్రామపంచాయతీలు కీలకమన్నారు. సొంత ఆలో చనలతో స్థానికంగా ఆదాయ వనరులను సమకూర్చుకో వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రతి మండలంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య,డిప్యూటీ ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, వెలుగు ఏపిఎం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):



సి.బెళగల్ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నందు సిబెళగల్ పోలీస్ స్టేషన్ ఎస్సై వేణుగోపాల్ రాజు తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేశారు వాహనదారులతో ఆటోలు పరిమితికి మించి ఎక్కించి నడప రాదని అలాగే మద్యం తాగి వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురవుతారని ప్రయాణికులను క్షేమంగా చేర్చాలిమాట్లాడు తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అధికలోడుతో వాహనాలను నడపరాదు మైనర్లు వాహనాలు నడపరాదు, డ్రైవింగ్ లైసెన్ కలిగి ఉండాలి, ద్విచక్ర వాహనాలు త్రిబుల్ ప్రయాణించరాదు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రమాదము జరిగినప్పుడు తలకు గాయాలు కాకుండా అందుకోసం హెల్మెట్ వాడాలి, అక్రమ రవాణా చేయరాదు, డ్రంకింగ్ డ్రైవ్ లో పట్టుబడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల రాజు తెలియజేశారు.

## చిన్నారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే వేదికగా చిల్డ్రన్స్ డే వేడుకలు నిలిచాయి.

కనేకల్ మండల, విలేకరి మాల్యం కిరణ్ కుమార్(శుభోదయం న్యూస్):




కనేకల్ మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, హెడ్మాస్టర్ రాజశేఖర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి అందరికి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ, నెహ్రూ గారికి పిల్లలన్నా గులాబీలన్నా ఎంతో ఇష్టమని,స్వాతంత్ర్య సమరంలో పాల్గొని ఎక్కువగా జైలుజీవితం గడిపారని, స్వతంత్ర భారతదేశానికీ తొలి ప్రధాని అయ్యారని, పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారని,నెహ్రూ గారిని ఆదర్శంగాతీసుకుని వారి అడుగుజాడల్లో నడచి మంచి దేశపౌరులుగా ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులునెహ్రూ గారి బాల్యం, విద్యాభ్యాసం, దేశభక్తి, దేశసేవ గురించి ఉపన్యసించారు. వక్తృత్వ పోటీలయందు విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి పిల్లలందరికి మిఠాయిలు పంచారు. ఈ సమావేశంలో హైస్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మీనాక్షి, షానూజ, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ జయరామిరెడ్డి, మరియు కృష్ణ పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలో బిజెపి కార్యకర్తల సంబరాలు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బీహార్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగరేసిన వేళ బద్వేల్ లో బిజెపి కార్యకర్తల సంబరాలు చేసుకున్నారు. బద్వేల్లో నాలుగు రోడ్ల కూడలిలో బాణాసంచ పేల్చి, మిఠాయిలు తినిపించుకుంటూ మోడీ, మోడీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ బీహార్ లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో పశ్చిమ బెంగాల్లో కూడా బిజెపి పార్టీ విజయాన్ని సాధిస్తాం అని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 243 సీట్లకు గాను 200 సీట్లకు పైగా ఘన విజయం సాధించడం మామూలు విషయం కాదు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు తిప్పలూరి రామసుబ్బారెడ్డి, బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొలిశెట్టి పవన్, ఉపాధ్యక్షుడు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, ఉపాధ్యక్షురాలు తుడిమెల్ల వీరలక్ష్మి, ధర్మిశెట్టి శ్రీలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి, రేనాటి రామయ్య, తిరుపతి రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబ్జాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్న వైసీపీ నాయకుడు చాపాటి నారాయణరెడ్డి





**బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):**

కడప జిల్లా, పోరుమామిల్ల మండలం, రంగసముద్రం గ్రామం పంచాయతీ సర్వే నెం. 1015 లో ఆర్ ఎస్ ఆర్ ప్రకారం 445 -89 సెంట్లు కొండగా కలదు. అయితే దీనిని కొందరు స్వార్థపరులు ఆక్రమించుకొని రెవెన్యూ వారిని తప్పుద్రోవ పట్టిస్తూ సమాజ గౌరవం పాటించకుండా స్వార్థంతో ప్రవర్తించుచున్నారు. 1015 సర్వే నంబర్లలో కొండగా గల దానిని కొందరు హక్కులేకపోయిన, డ్యూప్రోస్ ఫాలో కాకుండా డీకేటీ పట్టాలు పొంది వారి స్వలాభం కోసం స్కూలు, షాపింగ్ కాంప్లెక్స్ లు , హౌసింగ్ కాంప్లెక్స్లు కట్టించుకున్నారు. వివరాలు.1015 సర్వే నెం. శ్రీ వెంగమాంబ విద్యా సంస్థలు ఎటువంటి పట్టా కన్వర్షన్ డ్యూప్రోస్ లేకుండా ప్రైవేట్ స్కూలు లాబాలే ధేయంగా చేయుచున్నారు. 1251 సర్వే నంబర్ నందు కుంటగా కలిగిన భూమిని శ్రీ వెంగమాంబ స్కూల్ వారు ఆక్రమించుకొని పెద్ద బిల్డింగ్ కట్టినారు.1015 సర్వే నంబర్ నందు హౌసింగ్ కాంప్లెక్స్ ప్రైవేట్ వ్యక్తుల పేరుతో కమర్షియల్ హౌసింగ్ కాంప్లెక్స్ నెలకొల్పినారు. 1015 సర్వే నంబర్ నందు స్కూల్ ప్రకనే మెయిన్ రోడుకు కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ కట్టినారు. 1251 లో య.7-50 సెంట్లు కుంటను ఆక్రమించుట వలన నీరు నిలువలేక కుంటను ఆక్రమించిన కారణంగా వర్షపు నీరు రోడ్లమీదకు వచ్చి రోడ్లు కూడా దేభతినడానికి కారణం అవుచున్నది. కాలువల స్థానంలో స్కూలు మొదలగునవి భవనాలు కట్టినారు. దీని వలన మెయిన్ రోడ్లోనికి నీరు వచ్చి చేరుకున్నది.1251 సర్వే నంబర్ య 7-40 సెంట్లు కుంటను అనువంశికం క్రింద ఆన్లైన్లోకి య 3-36 సెంట్లను ఏకించుకుని ఆ కుంటలో ఇంకను య 2-00 ఎకరాలు అదనంగా తీసుకుని వారి అధ్వర్యంలోకి తెచ్చుకుని ఇంటి స్థలాల రూపంలో అమ్ముకుని దాదపు 100 కోట్లు విలివ గల కుంటను ఆన్లైన్ చేయుంచుకొనిన్నారు...?గౌరవనీయులైన తహసిల్దార్ వారు గానీ,గౌరవనీయులైన రెవెన్యూ డివిజనల్ అధికారి వారు గానీ, గౌరవనీయులైన కలెక్టర్ వారు గాని, తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచునము. కోట్లకు విలువైన కుంటను ఆన్లైన్ చేసిన అధికారులపైన కూడా చర్యలు తీసుకోవలెను అని కోరుచున్నాము.. పై వారికి పొలాలు కలిగి ఉన్నను డీకేటీ పట్టాలు ఒకే కుటుంబం వారికి ఎలా ఇచ్చినారు. కుంట నందు కూడా పట్టా పొంది ఉన్నారు! కొండ వ్యవసాయ భూమిని కమర్షియల్ స్కూల్, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్, కమర్షియల్ హౌసింగ్ కాంప్లెక్స్ లుగా వచ్చినయి తెలపగలు అని ప్రశ్నించిన వైఎస్సీపీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి న్యాయ విచారణ జరిపి, నిజనిర్ధారణ ద్వారా దోషులని కఠినంగా చట్టపరంగా వారిని శిక్షించాలని కోరుకుంటామ్. ఈ భూములని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని అవినీతికి అడ్డుకట్ట వేయగలరు అని మీడియా ప్రతినిధులు తో కలిసి తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేశాము అని వైఎస్సీపీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి అన్నారు.

# ఆత్మీయ కలయిక వనమహోత్సవం

**కృష్ణాజిల్లా, స్టాఫ్ రిపోర్టర్ లంక ఈశ్వర్ కుమార్ బాబు(శుభోదయం న్యూస్):**




ఆర్ ఎం పి లు లేని వ్యవస్థను ఊహించలేం మాజీ ఎం ఎల్ సి , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఆంధ్రప్రదేశ్ పి ఎం పి ఆర్ ఎం పి జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులుటి డి జనార్ధన్ ఘనంగా గ్రామీణ వైద్యుల వనమహోత్సవం పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామీణ వైద్యులు కుటుంబ సభ్యులు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ నల్లూరి రామారావు కొబ్బరి తోటలో గ్రామీణ వైద్యులం ఆత్మీయ కలయిక వనమహోత్సవం ఆర్ఎంపి డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బి వెంకట రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాల నుంచి పెద్ద ఎత్తున గ్రామీణ వైద్యులు వారి కుటుంబ సభ్యులతో ఈ వనమహోత్సవంలో పాల్గొని ఆనందోత్సాహాలతో ఆత్మీయంగా గడిపారు. ఆటల పోటీలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ టి డి జనార్ధన్ మాట్లాడుతూ భారతదేశంలో ఆర్.ఎం.పి లు లేని వ్యవస్థను ఊహించలేమని వీరి అవసరం రాష్ట్రానికి, భారతదేశానికి ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పరంగాను ప్రైవేట్ పరంగాను క్వాలిఫైడ్ వైద్యులు ఎంతమంది ఉన్నా ఇంకా అనేక గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి వైద్య సేవలు అందటం లేదని కావున గ్రామీణ వైద్యులు లేకుంటే నిరుపేద బడుగు వర్గాలకు వైద్య సేవలు అందవన్నారు. పగలనకా రాత్రనక ఎండనక వాననక ఎంత కుగ్రామమైన అందరికీ అందుబాటులో ఉండేది గ్రామీణ వైద్యులేనన్నారు. వారికి ఇంకా నైపుణ్యం పెంచుతూ తగు శిక్షణ ఇప్పించి ప్రభుత్వ గుర్తింపు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్ని సంఘాలు ఉన్నా అందరూ ఐకమత్యంతో ఉంటే ఇది సాధ్యమవుతుంద న్నారు. మరో అతిథి, ఆంధ్రప్రదేశ్ పీఎంపీ ఆర్ఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ నేటికీ అనేక గ్రామాల్లో 60 నుంచి 70% గ్రామీణ వైద్యులే ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో గుర్తింపు కలిగి ఉన్నారన్నారు. వీరు ప్రభుత్వాల ఎన్నికల సమయంలో అనేకమంది ప్రజాప్రతినిధుల గెలుపు ఓటముల ను ప్రభావితం చేయగలరని పేర్కొన్నారు. అలాగే సంఘం రాష్ట్ర ఫెంపా అధ్యక్షులు జిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు నైపుణ్యంతో వృత్తి నిర్వహిస్తూ రాబోవు తరానికి నైతిక విలువలు నేర్పించాలన్నారు. ఈ క్రమంలో పెంప వ్యవస్థాపక అధ్యక్షులు, టి రాజా సిద్ధార్థ, సతీష్, తపన ఫౌండేషన్ అధినేత, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా లీగల్ అడ్వైజర్ మేడిశెట్టి పాములు, మేడి వ్యాలీ హాస్పిటల్ అధినేత పి ఆర్ చక్రవర్తి, మహిళా కమిటీ చైర్మన్ ఎన్ . సుగనేశ్వరి,చప్పడి వెంకటేశ్వర రావు, డాక్టర్ ఎన్ ఎల్ రావు, ఎం. సుధాకర, ఎం ఉపేంద్ర రెడ్డి, ఎస్ రత్న శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి రాంబా బు, జిల్లా ట్రెజర్ కె రంగా రావు, పి.జార్జి బాబు, మురళీకృష్ణ, శివరామకృష్ణ, ఎంవి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం








**- ఎమ్మెల్యే**

**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

జంగారెడ్డిగూడెంలోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన చిల్డ్రన్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా విభాగాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, చింతలపూడి ఎమ్మెల్యే సొంఘా రోషన్ కుమార్ క్రికెట్, వాలి బాల్, బాస్కెట్ బాల్ క్రీడలను ఆడి అందరిని అలరించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తు, వారిలో సృజనాత్మకత, విద్య, నీతులు, క్రమశిక్షణ పెంపొందించే దిశగా ప్రతి తల్లిదండ్రులు, విద్యాసంస్థలు పని చేయాలని సూచించారు. నేటి పిల్లలు రేపటి నాయకులు కావడంతో, వారికి బలమైన పునాది అవసరమని అన్నారు. విద్యతో పాటు క్రీడలలో, కళల్లో ప్రగతి సాధించేలా పాఠశాలలు అవకాశం కల్పిస్తున్నందుకు సిల్వర్ ఓక్స్ పాఠశాల నిర్వహణను అభినందించారు. పిల్లల ప్రతిభను వెలికితీసే ప్రతి కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా పఠనం, ఆటలు, వృత్తిపరమైన నైపుణ్యాలు మూడింటినీ పిల్లలు సమానంగా అభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంఘా రోషన్ కుమార్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, జనసేన కౌన్సిలర్ తాతాజీ, స్కూల్ చైర్మన్, డైరెక్టర్, సిబ్బంది విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):**



సి బెళగల్ 58వ జాతీయ గ్రంథాలయ వారు ఉత్సవాలలో సందర్భంగా, కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, ఆదేశాల మేరకు సి.బెళగల్ గ్రంథాలయ లైబ్రేరియన్ వెంకటరమణ గ్రంథాలయ వారోత్సవాలును పశువైద్యాధికారిణి డాక్టర్ వి .శృతి కీర్తి మరియు టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ ప్రారంభించారు, అనంతరం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి నీనిర్వహించారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుల కి, ప్రైవేట్ పాఠశాల ప్రధానో పాధ్యాయుల కి, 14.11.25. నుండి 20.11.25 వరకు, జరుగు గ్రంథాలయ వారోత్సవాలకు, విద్యార్థినీ విద్యార్థులను, పంపాలని, గ్రంథాలయాలకు వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడలు మరియు క్విజ్. పోటీలు నిర్వహించబడతాయి. గ్రామ ప్రజలు, పాఠకులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాను. ఇందులో విజేతలకు, ముగింపు సభ రోజు, అనగా, 20.11.2025 వ తేదీన బహుమతి ప్రధానం చేయబడును అని లైబ్రేరియన్ వెంకటరమణ తెలియజేసారు.

## విద్యుత్ నియంత్రిక చుట్టూ ఫెన్సింగ్

**కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):**



సి. బెళగల్ మండల కేంద్రం నందు బస్టాండ్ ఆవరణలో విద్యుత్ నియంత్రిక చుట్టూ ముందు జాగ్రత్తగా ప్రమాదాలు జరగకుండా ఫెన్సింగ్ వేయడం జరిగింది. అని సి.బెళగల్ విద్యుత్ సబ్ డివిజన్ ఏఇ సుకుమార్ తెలియజేశారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న వైసీపీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి

**కనేకల్ మండల, విలేఖరి మాల్యం కిరణ్ కుమార్(శుభోదయం న్యూస్):**



కనేకల్ మండలం బిదురుకోంతం గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ కె. బసవరాజు వారు నిర్మించిన నూతన గృహంలో గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆశీర్వాదాలు అందిస్తూ, కొత్త ఇల్లు వారికి సుఖశాంతులు, అభివృద్ధి చేకూర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, పాటిల్ వీరభద్ర రెడ్డి, సర్పంచ్ పణింద్ర గౌడ్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆదిగానిపల్లి గోపాల్తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 126 రకం వరి విత్తనం సాగుకు అనుమతివ్వాలి పోతునూరులో జరిగిన రైతుల సమావేశం డిమాండ్.

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):**




ఏలూరు జిల్లా, దెందులూరు మండలం(పోతునూరు) రబీకి 126 రకం వరి విత్తనం సాగుకు అనుమతి ఇవ్వాలని, 126 వరి విత్తన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం పోతునూరులోని రైతు సేవా కేంద్రం సమీపంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ రబీలో అధిక దిగుబడి నిచ్చే వరి విత్తనం 126ను సాగు చేయవద్దు. ప్రభుత్వం కొనుగోలు చేయదని అధికారులు ప్రచారం చేయడంతో ప్రత్యామ్నాయంగా మరో విత్తనం లేక అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఖరీఫ్ పంట తుఫాను కారణంగా పంట దెబ్బతిని కౌలు రైతులు, రైతులు నష్టపోయారని చెప్పారు. తక్కువ కాల పరిమితిలో సాగు అయ్యే 126 రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయంగా మరో విత్తనం లేకుండా రైతులు సాగుకు మొగ్గు చూస్తే విత్తనం 126ను సాగు చేయవద్దని చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. 126 రకం వరి విత్తనం సాగుకు అనుమతి ఇచ్చి ఆ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గండి రాజా, పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చాచా నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడిలో బాలల దినోత్సవం మరియు 58 వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా చింతలపూడి గ్రంధాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా శ్రీ సొంగా రోషన్ కుమార్ పాల్గొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, శాసన సభ్యులు ప్రసంగిస్తూ. గ్రంథాలయాలకు వెళ్లడం పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని తెలియజేసారు, పుస్తక రూపంలోనే కాకుండా మారుతున్న కాలానుగుణంగా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. నూతనంగా ఈరోజు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా పదవి బాధ్యత లు తీసుకున్న వారికీ నా శుభాకాంక్షలు అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గాపార్వతి, మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రీ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం కొయ్యలగూడెం మండలం బైనగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కర్షకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నదని, రైతులు న్యాయమైన ధరకే ధాన్యం అమ్మే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ పారేపల్లి నరేష్, జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, సొసైటీ అధ్యక్షులు మద్దు బాల నాగేశ్వరరావు, డైరెక్టర్లు తుమ్మలపల్లి అంజలి, బాలం నరేష్, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తన సొంత ఖర్చులతో ఎర్రగుంటపల్లి రహదారి మరమ్మత్తులు చేయిస్తున్న తాళ్లూరి రాధా రాణి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా.చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ.మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాళ్లూరి రాధా రాణి సొంత నిధులతో రేచర్ల టు ఎర్రగుంటపల్లి ఆర్ అండ్ బి రోడ్డులో ప్రజలు నిరంతరం పడుతున్న ఇబ్బందులను గమనించి గుంతలను సొంత నిధులతో స్వయంగా దగ్గర ఉండి రోడ్డును బాగు చేస్తున్న తాళ్లూరి రాధా రాణి ఈ కార్యక్రమంలో చింతలపూడి మండలం తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ గోలి సత్యనారాయణరెడ్డి గోలి శాంతా రెడ్డి గారపాటి సత్యనారాయణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఈ పాల్గొన్నారు

## సింగగూడెం ప్రాథమిక పాఠశాలలో బాల దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా లింగపాలెం మండలం సింగగుడెం పంచాయతీలోని ఆదర్శనగర్ గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల. ప్రమీల ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ బోధనను అందిస్తూ, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి విశేషంగా కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు బత్తుల. ప్రమీలను అభినందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు అలరించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో పంటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- జిల్లా వనరుల కేంద్రం కర్నూలు.

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి .బెళగల్ మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అధ్యక్షతన ఆత్మ వారి జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ సబ్ డివిజన్ ఎడిఏ ఎన్.సాలు రెడ్డి మరియు వై.అర్ణ పూర్ణ హాజరు అయ్యారు. ఏడిఏ సాలు రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్నా పంటలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను సస్య రక్షణ పద్దతులను ఏడిఏ మాట్లాడుతూ మినుము పంటలో సస్యరక్షణ చర్యలు మరియు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మినుము పంట 90 రోజుల కాలవ్యవధిలో ఉంటుందని తెలిపారు. అధిక దిగుబడి నిచ్చే రకాలను – 9 , అంకుర్ విత్తనాలు రైతులు ఎంపిక చేసుకొని అధిక దిగుబడును సాధించాలని తెలిపారు. అదేవిధంగా మినుములో ముఖ్యంగా ఆకుమాడు తెగులు లేదా తలమాడు తెగులు సోకుతుంది అని తెలియజేశారు. మినుములో ఎల్లో మోజాయిక్ వైరస్ తెగులు ఆశిస్తుందని తెలియజేశారు. దీని నివారణకు ఎసిఫేట్ 0.1 గ్రామ్ లేదా పిప్రోనిల్ 2 ఎం .ఎల్ లేదా డైమిథియేట్ 2 ఎం ఎల్ పిచికార్ చేసుకోవాలని తెలిపారు. బెట్ట పరిస్థితిలో 19.19.19 లేదా 13.0.45. సూక్ష్మ దాతు ఎరువులను పిచికారి చేసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా వైరస్ తెగులుకు ఎటువంటి మందు లేదు దానికి నివారణగా తామర పురుగులను నివారించుకోవడం వల్ల అక్కడక్కడ లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కొంతవరకు నియంత్రించవచ్చుని ఏడీఏ గారు తెలిపారు. రైతు శిక్షణా కేంద్రం వారు ఆత్మ వారి ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ వై.అన్నపూర్ణాదేవి మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు అతీతంగా విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. దీనివల్ల మొక్కలు ఎండిపోకుండా తెగుళ్లను తట్టుకొని గలవు అని తెలియజేశారు. ప్రస్తుతం రబీ సీజన్లో అత్యధికంగా మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు కావున మొదటగా విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా అంతర పంటలు మరియు కంచ పంట, ఎర పంటలను వేసుకోవాలని తెలియజేశారు. మొక్కజొన్నలో ప్రస్తుతం కత్తెర పురుగు ఆశిస్తుంది. దీని నివారణకు ఒక లీటర్ నీటికి ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.6 గ్రాముల మరియు స్పైనోసాడ్ 0.3 కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పత్తి సాగు చేస్తున్నటువంటి రైతులు కచ్చితంగా అంతర పంటలు కంది వేసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో ముఖ్యంగా గులాబీ రంగు పురుగు ఆశిస్తుంది. దీని నివారణకు ఎకరంనకు పది నుంచి 15 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకొని వాటి ఉధృతిని గమనించి దానిని బట్టి తగిన మందులు అసిస్టామా ప్రైడ్ 0.3 గ్రాములు మరియు తయో మిథాగ్జామ్ 0.5 గ్రాముల లీటర్ నీటికి కలుపుకొనిపిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా వరి పంటను కూడా పరిశీలించారు ఉల్లికోడు ఆశించిందని దీని నివారణకు నాటిన పది నుంచి 10 నుంచి 15 రోజుల కాలవ్యవధిలో కార్బో ఫ్యూజిరాన్ 3 జి 10 కేజీల గుళికలను లేదా పిప్రోనిల్ 2.0 ఎం ఎల్, లేదా ఫ్లూబెండమైడ్ 48 ఎస్ 0.1 ఎం ఎల్ పిచికారి చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం ఆర్ చక్రవర్తి నాయక్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ శిరీష మరియు వ్యవసాయ సిబ్బంది విహెచ్ఎ హనీఫ్ ,ఎంపీఈఓ భాస్కర్, ఈశ్వర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# 72వ అఖిలభారత సకకార వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఆస్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయంన్యూస్):



ఏలూరు డి సి సి బి కార్యాలయంలో జరిగిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల కార్యక్రమం లో పాల్గొని జెండా వందనం చేసిన అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు. ఈ సందర్భంగా సహకార వారోత్సవాల గోడపత్రికను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో డి సి ఓ ఆరుమిల్లి శ్రీనివాసు డి సి సి బి సిబ్బంది డీజీఎం లు జిఎం లు పాల్గొనారు ఈ సందర్భంగా గన్ని మాట్లాడుతూ ఇది ఏదో సాధారణంగా జరుపుకునే కార్యక్రమం కాదు మన దేశ అభివృద్ధికి పునాదిగా నిలిచిన 'సహకార భావన' పట్ల మన విశ్వాసాన్ని మరోసారి స్మరించుకునే, పునరుద్ఘాటించే సందర్భం ఇది. ప్రజలను ఏకం చేసే, గ్రామాలను బలోపేతం చేసే, రైతు జీవనాన్ని సుసంపన్నం చేసే శక్తి ఈ సహకార ఉద్యమంలో ఉంది. చిన్న రైతు నుంచి కళాకారుడు వరకు, మహిళ నుంచి యువ పారిశ్రామికవేత్త వరకు సమిష్టి శక్తిని సమృద్ధి దిశగా నడిపించే ఆధారం సహకారమే. ఈ వారం సహకార ఉద్యమ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే అనేక ప్రధాన అంశాల చుట్టూ సాగనుంది. డిజిటలైజేషన్ నుంచి గ్రామీణాభివృద్ధి వరకు, సహకార విద్యా సంస్కరణల నుంచి కొత్త రంగాల్లో సహకార విస్తరణ వరకు ప్రతి అంశం మన సహకార రంగం తీసుకుంటున్న కొత్త దిశను ప్రతిబింబిస్తుంది. యువత, మహిళలు, బలహీన వర్గాలకు శక్తినిచ్చే చర్చలు, సహకార రంగం మరింత బలపడటానికి కావలసిన ఆవిష్కరణలు ఈ ప్రధాన అంశాలపై కేంద్రీకరించుకుని, ఈ వారం పొడవునా అఖిల భారత సహకార వారోత్సవాలను జరుపుకోబోతున్నాము.కాలానుగుణంగా జరుగుతున్న మార్పులను గమనిస్తూ మనం కూడా మార్పు చెందుతూ మార్పుల వలన కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకుని సహకార వ్యవస్థను మరింత బలపురుద్ధాం అని అన్నారు..

# గ్రీవెన్స్ కార్యక్రమంలో ఏపి ట్రైకార్ ఛైర్మన్ బోరగం శ్రీనివాస్

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):





కొయ్యలగూడెం మండలంలోని కొయ్యలగూడెం మార్కెట్ యాడ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ పోలవరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ నివాసం వద్ద "గ్రీవెన్స్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను వివరించారు. అనంతరం బోరగం శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరదిశగా తీసుకెళ్లానని తెలిపారు. చెరువు పై పనులు మరమ్మతులు చేపట్టాలని, సీ సీ రోడ్డులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్రావెల్ రోడ్డు, 11 కే వి కరంట్ వైరు కళింగ పేట లో సమస్యలు, గవరవరం లో రెవిన్యూ సమస్యలు, కొయ్యలగూడెంలో పెన్షన్ సమస్యలు గురుంచి అధికారులకు వివరించారు, అశోక్ నగర్ కి చిందిన మానసిక వికలంగురాలు షేక్ అలీషా కి సదరంలో 90% మాత్రమే ఇచ్చారని, కాని వారు మానసిక రోగి వారని పూర్తి వికలాంగురాలు వరకు 100% ఇవ్వాలి అని బోరగం శ్రీనివాస్ కు వినతి అందజేశారు. ఇలాంటి సమస్యలు మండలంలో చాలా ఉన్నాయని, అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు బొరగం శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు మడకం కన్నపరాజు, పెండ్యాల రమాదేవి, నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకట నారాయణ, పారెపల్లి రామారావు, బొబ్బర చిన్నరాజు, నిమ్మగడ్డ రవీంద్ర, పొట్ట రామారావు, జారం చాందిని, ఆకుల అరుణ, గవరవరం సొసైటీ అధ్యక్షులు దుగ్గిరాల బోస్, కన్నాపురం సొసైటీ అధ్యక్షులు ఎం. వీర్రాజు, మంగిన కొండ, పారెపల్లి నరేష్, పి వి వి సత్యనారాయణ, చాపల చిన్నబాబు, ఎంపీటీసీ షేక్ బాజీ,తేజ, తిలక్ తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# కొయ్యలగూడెం మండలం పట్టణ అభివృద్ధికై కృషి చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు బొరగం శ్రీనివాస్ ను కోరారు. శుక్రవారం కొయ్యలగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ , పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ ( ప్రజా దర్బార్) లో కొయ్యలగూడెం మండలం పాత పరింపూడి గ్రామంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహం, అంకాల గూడెం గ్రామంలో ఉన్న బీసీ కాలేజ్ బాలుర వసతిగృహం, వేరే మండలాలకు తరలించడంతో కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వసతి గృహాలు లేక ఇబ్బంది పడుతున్నారని, ఏళ్ల తరబడి కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న పలు వసతి గృహాలను, కార్యాలయాలను పలు రాజకీయ పార్టీల నాయకులు వారి ప్రాంతాల అభివృద్ధి కోసం తరలించుకుపోతున్నారని కొయ్యలగూడెం పట్టణంలోనే కొనసాగించాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కొయ్యలగూడెంలో కావలసిన అగ్నిమాపక కేంద్రం, ఏర్పాటు చేస్తామని చెప్పిన అగ్నిమాపక కేంద్రం కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రజలకు హామీ ఇచ్చి, అగ్నిమాపక కేంద్రం మంజూర అయిందని తమ పట్టణంలో ఏర్పాటు చేస్తామని ప్రగల్బాలు పలికి ఇప్పటివరకు ఎక్కడ ఏర్పాటు చేయలేదని, 2014 జూలై 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫైర్ స్టేషన్ , 50 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, త్వరితగతిన ఏర్పాటుకు కృషి చేస్తామని మాట ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలు హామీలు అన్నీ కూడా కొయ్యలగూడెం పట్టణానికి అందని ద్రాక్షావలె ఉన్నాయని, బొరగం శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసి కొయ్యలగూడెం పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆంజనేయరాజు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి లక్క లక్ష్మణరావు, సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు, ఎర్రం పేట గ్రామ శాఖ కార్యదర్శి చింతలపూడి దుర్గారావు పాల్గొన్నారు.

# కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమం





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

జాతీయ బాలల దినోత్సవం నవంబర్ 14 వ తారీకు సందర్భంగా. కృష్ణ శారద డిగ్రీ కళాశాల యందు. ఘనంగా. పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారిని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరెస్పాండెంట్ .పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి . మరియు మాజీ ప్రభుత్వ సలహాదారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని ఆయన 1889 నవంబర్ నెల 14వ తారీఖున తండ్రి మోతిలాల్ నెహ్రూ. తల్లి స్వరూప రాణి. గార్లకు జన్మించడం జరిగింది. భారతదేశపు స్వాతంత్రం కోసం పోరా పోరాటం చేసిన ప్రముఖులలో ఒకరు పండిట్ జవలాల్ నెహ్రూగారు. భారతదేశ నికి 17 సంవత్సరాలు ప్రధానిగా పని చేస్తూ ప్రాణాలు వదిలారు.దేశం కోసం అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని. నేటి బాలురే రేపటి పౌరులని ఆయన అన్నారు. అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతున్నదని. ఆయన తర్వాత కుమార్తె ఇందిరా గాంధీ గారు మరియు రాజీవ్ గాంధీ గారు దేశం కోసం ప్రాణాలర్పించారని వారి త్యాగాలను భారత ప్రజలు ఎన్నడు మరువలేరని. నేడు మన భారతదేశంలో అల్లర్లను విధ్వంసాలను. మానవ బాంబులను తయారుచేసి మన దేశాన్ని విచ్ఛిన్నం చేసే దానికి మన పక్కనున్న . పాకిస్తాన్ మొదటి నుండి తీవ్రవాదులను పెంచి పోషిస్తూ మన దేశంలోకి అక్రమంగా పంపడం జరుగుతుంది. పహల్గాం. మరియు. ఢిల్లీలో జరిగిన మరణ హోమం. భారత్లో డాక్టర్లుగా పనిచేస్తూ మానవ బాంబులుగా .తయారై మనుషులను చంపడం. విష ద్రవ్యాన్ని తయారుచేసి వేలాది మంది అమాయక ప్రజల ప్రాణాలను తీసేదానికి భారీ కుట్ర జరిగిందని దీన్ని వెంటనే ప్రభుత్వం వర్గాలు గుర్తించి విఫలం చేశాయని. దేశంలో భిన్న భాషలు .భిన్న సంస్కృతులు. భిన్న మతాలు.భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన భారతదేశం అని. మన దేశంలో ఉన్న స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రపంచంలో ఎక్కడా లేవని. ప్రపంచంలోని ముస్లిం దేశాలలో. షియా లు. సునీలు .అని వాళ్లు వాళ్లే ఆధిపత్యం కొరకు.ఏళ్ల తరబడి పోరాటం చేస్తూ లక్షలాదిమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని. నేటి యువత .ఈ దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా. నేను ఈ దేశానికి ఏం చేశాను అని గుర్తుంచుకోవాలని. యువత తప్పుడు మార్గంలో నడవకుండా దేశ రక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని. పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి కోరిక కూడా అదేనని నాగార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఉచిత సైకిళ్లు పంపిణీ

కొత్తపట్నం (శుభోదయం న్యూస్):



బాలల బంగారు భవిష్యత్తుకు మనందరం కలిసికట్టుగా కృషి చేద్దామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్నీ పురస్కరించుకొని 20 మంది విద్యార్థినీ లకు ఎస్బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య అధ్యక్షత వహించారు. రీజినల్ ఆఫీస్ హెచ్.ఆర్.మేనేజర్ ఎ.ఎన్.వి.ఎస్.నళినీకాంత్, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు కె.రవికుమార్, వేదం రాజేష్ బాబు, విశ్రాంత ఎస్బిఐ ఆఫీసర్ కె.జానకిరామయ్య, ఈతముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ చెంచు పున్నయ్య, ఎంఈఓ1 తులసి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చు అన్నారు. నేటి బాలలందరూ ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానాలకు ఎదగాలన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావ్ కార్యక్రమం స్ఫూర్తితో తమ బ్యాంకు బాలికలకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒంగోలు రీజియన్ పరిధిలో ఈతముక్కల పాఠశాల విద్యార్థులకు 20 సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బాలల దినోత్సవం రోజున ఎస్బిఐ ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ఎస్బిఐ వ్యాపార కార్యకలాపాలతో పాటు సామాజిక బాధ్యతలో కూడా ముందు ఉండటం సంతోషమన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా బాలిక విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. సైకిళ్ళు అందుకున్న బాలికలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇకపై పాఠశాలకు తాము చాలా సులభంగా రాగలమని దీనితో తమ చదువులపై మరింత శ్రద్ధ పెట్టడానికి అవకాశం కలుగుతుందన్నారు.

## విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా చింతలపూడిలో విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ మధుబాబు తెలిపారు శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జి మధుబాబు మాట్లాడుతూ పిల్లలు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థితికి చేరాలన్నారు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవడం వల్ల జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు చదువుతున్న స్కూల్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని నేటి బాలలే రేపటి పౌరులుగా బావి భారత తరాలకు దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్పిఒ టి సత్యవతి చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ క్రాంతి కుమార్ స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్ న్యాయవాదులు ఉమర్ ఫారూఖ్ కేకే దుర్గాభవాని సోషల్ వర్కర్ ఎండి అక్బర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయిని నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల మధ్య ఘర్షణ

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి సుబ్బరాజు హై స్కూల్ నందు విద్యార్థుల మధ్య గొడవ జరిగి చందు అనే విద్యార్థి చేయి విరిగి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళటానికి ప్రధానోపాధ్యాయిని నిర్లక్ష్యమే కారణమని విద్యార్థి తండ్రి ఆరోపిస్తున్నాడు. ఇది 14 రోజుల క్రితం క్లాస్ రూమ్ లో ఉపాధ్యాయుడు లేని సమయంలో జరిగిన గొడవగా తెలుస్తుంది. క్లాస్ రూమ్ లో ఉపాధ్యాయుడు లేని పక్షంలో మరొకరిని ఎక్స్ట్రా డ్యూటీ వేయవలసిన బాధ్యత ప్రధానోపాధ్యాయునిపై ఉంది అని సీనియర్ ఉపాధ్యాయులు చెబుతున్న మాట. కానీ ఇక్కడ అలా జరగలేదు. గొడవ జరిగి విద్యార్థి చేయి విరిగిన తర్వాత ఎక్స్ట్రా డ్యూటీ వేసినట్లుగా చెబుతున్నారు. ప్రధానోపాధ్యాయిని బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని బాధిత విద్యార్థి తండ్రి ఆరోపిస్తున్నాడు. మాకు న్యాయం చేయమని పాఠశాలకు వచ్చి అడిగితే ఏం చేసుకుంటారో చేసుకోండి నాకు సంబంధం లేదు అని సీరియస్ గా చెప్పి తనపై(బాధిత విద్యార్థి తండ్రి) పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నాడు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రధానోపాధ్యాయినిపై చర్యలు తీసుకొని నా కుమారుడికి న్యాయం చేయాలని తండ్రి కోరుతున్నాడు. ఈరోజుకు ఈ విద్యార్థికి జరిగిన నష్టం మరో విద్యార్థికి జరగకుండా ఉంటుందా! అని మిగిలిన తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఘటన జరిగిన తర్వాత ఎక్స్ట్రా డ్యూటీ వేసి సంతకం పెట్టమంటున్నారని, మొత్తం ఘటనకు తనను బలి పశువును చేయాలని చూస్తున్నారని ఎం టి ఎస్ ఉపాధ్యాయుడు వాపోతున్నాడు. దీనిపై జిల్లా అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## విద్యార్థులు చదువులో మంచి ఉత్తీర్ణత సాధించాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కోయిలగూడెంలో విద్యార్థులు చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న ఎంపీపీ మూడో వార్డ్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ట్రైకర్ చైర్మన్ శ్రీనివాస్ హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఎంపీపీ మెయిన్ పాఠశాలలో విద్యార్థులు కోలాహలంగా బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పోట్టా రామారావు, ఏపీ ఎడ్యుకేషన్ ఇన్స్ట్రక్షన్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, పారేపల్లి రామారావు, నిమ్మగడ్డ రవీంద్ర, బొబ్బర చిన్నరాజు, వార్డ్ మెంబర్ పులపల్లి రవికుమార్, ప్రధానోపాధ్యాయులు ఊస్సే కోటేశ్వరరావు, ప్రసాద్, సుశీల రాజ్ కుమారి,రాజ్యలక్ష్మి, యోసేపు, రాయపూడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శాప్ డైరెక్టర్ - కొవ్వాసు

పోలవరం ప్రతినిధి (శుభోదయం న్యూస్):



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎమ్మెల్యే మద్దిపాటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## పాస్ ఉంటేనే లోపలికి అనుమతి

మరికొన్ని గంటల్లో మహేశ్–రాజమౌళి సినిమాకు సంబంధించిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ భారీ లెవల్లో జరగబోతుంది. శనివారం(నవంబరు 15) సాయంత్రం హైదరాబాద్ శివారులో ఈ వేడుక జరగనుంది. గత కొన్నిరోజుల్లో పలు ప్రమాదాలు జరిగిన దృష్ట్యా.. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే వీడియో రిలీజ్ చేసి తగు జాగ్రత్తలు చెప్పారు. ఇప్పుడు హీరో మహేశ్ బాబు వంతు వచ్చింది. పాస్‌పోర్ట్ (ఈవెంట్ పాస్) ఉంటేనే లోపలికి అనుమతి ఉంటుందని, లేదంటే మాత్రం వచ్చేయకండి అని సుతిమెత్తగా చెప్పారు. ఇంకా చాలా ఈవెంట్స్ ఉండనే ఉంటాయని అభిమానులు కంగారుపడొద్దని జాగ్రత్తలు చెప్పారు. 'ఈవెంట్ రోజున ఆర్ఎఫ్‌సీ మెయిన్ గేట్ మూసేసి ఉంటుంది. మీతో పాటు ఉన్న పాస్ స్కాన్ చేస్తే మీరు ఏ గేటు నుంచి రావాలో చూపిస్తుంది. ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించండి. పోలీసులకు, సెక్యూరిటీ వాళ్లకు సహకరించండి. పోలీసులు మనకు చెప్పింది ఏంటంటే.. అందరూ ఎంత తక్కువ ట్రాన్స్‌పోర్టేషన్‌తో వస్తే అందరికీ అంత ఈజీగా ఉంటుంది. పాస్‌పోర్ట్ లేకుండా కంగారుపడి వచ్చేయకండి. మనకు ఇంకా చాలా ఈవెంట్స్ ఉంటూనే ఉంటాయి. రేపు సాయంత్రం కలుద్దాం' అని మహేశ్ బాబు చెప్పారు.



## హీరోగా టాలీవుడ్ కమెడియన్.. టైటిల్‌తోనే హైప్!

టాలీవుడ్‌కు ఆణిముత్యంలా దొరికిన కమెడియన్ సత్య. అతని కామెడీ టైమింగ్ చూసి మరో బ్రహ్మానందం దొరికాడంటూ ఇప్పటికే ప్రశంసలొచ్చాయి. అటు నటుడిగా.. ఇటు కమెడియన్‌గా టాలీవుడ్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నారు. మత్తు వదలరా మూవీలతో సత్య తానేంటో నిరూపించుకు న్నాడు. తెలుగు సినిమా కామెడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాడు. తాజాగా ఆయన హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. మత్తు వదలరా, హ్యాపీ బర్త్ డే చిత్రాలను తెరకెక్కించిన రితేశ్ రాణానే సత్యను హీరోగా ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రంపై టాలీవుడ్ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ చిత్రాకి జెట్లీ అనే ఆసక్తికర టైటిల్ ఖరారు చేశారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ టాలీవుడ్ సినీ ప్రియులను తెగ ఆకట్టుకుంటోంది.



## 'అఖండ 2 : తాండవం' తో బాలయ్య మాస్ పండగ మొదలు

నందమూరి బాలకృష్ణ అంటే ప్రత్యేకమైన డైలాగ్ డెలివరీ, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ ఇంపాక్ట్ తప్పక గుర్తుకు వస్తాయి. స్క్రీన్ మీద కనిపిస్తే థియేటర్లు దద్దరిల్లుతాయి. ఇప్పుడు అదే ఎనర్జీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి బాలయ్య 'అఖండ 2 : తాండవం' తో సిద్ధమవుతున్నాడు. బోయపాటి శ్రీను %-% బాలయ్య కాంబినేషన్ అంటే ఎలాంటి స్థాయి హడావిడి జరుగుతుందో ప్రేక్షకులు బాగా తెలుసు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌తో అఖండ సీక్వెల్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. శివతాండవం చేస్తున్నట్టుగా బాలయ్య అద్భుతమైన లుక్ ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో అద్భుత స్పందన వచ్చింది. ఆ తర్వాత వచ్చిన టీజర్ మరింత సెన్సేషన్ క్రియేట్ చేసింది. బాలయ్య పవర్, బోయపాటి స్టైల్ ఎలివేషన్స్, తమన్ బ్లాస్టింగ్ బీజీఎం అన్ని కలిపి సినిమాపై అంచనాలు రెట్టింపు చేసింది. పాన్ ఇండియా ఆడియన్స్ కూడా ఈ సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాపై భారీ అంచనాల నడుమ ఇప్పుడు మేకర్స్ ముంబై పీవీఆర్ జుహూలో 'అఖండ 2' ఫస్ట్ సింగిల్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఇప్పటి వరకు బాలయ్య సినిమాలు హైదరాబాద్ లేదా ఆంధ్రా/తెలంగాణలో ప్రమోషన్స్ చేసేవి. కానీ ఈసారి పాన్ ఇండియా టార్గెట్‌తో నేరుగా ముంబైలో ఈవెంట్ ప్లాన్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఇదే ఈవెంట్‌తో సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభం కానున్నాయి. సంగీత దర్శకుడు ఎస్.తమన్ మొదటి భాగంలో అందించిన %బీ+వీ% ఇప్పటికీ కల్ట్ లెవెల్ లో ఉంది. ఈసారి కూడా అఖండ రేంజ్‌ను మించిపోయేలా సౌండ్ డిజైన్, %బీ+వీ%, పాటల్లో తన బెస్ట్ ఇచ్చాడు. నాలుగు నిమిషాల పాటు సాగిన ఈ పాటలో బాలకృష్ణ పవర్ ఫుల్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులకి మంచి అనుభూతి అందించాడు. బాలయ్య మాస్ ఇంపాక్ట్‌ను థియేటర్లలో ఎన్నడూ లేని విధంగా అనుభూతి చెందించేలా తమన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు అర్థమవుతుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న 'అఖండ 2 : తాండవం' డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. రిలీజ్‌కు ముందే ఫ్యాన్స్ సోషల్ మీడియాలో "తాండవం మొదలైంది" అంటూ భారీ ట్రెండ్ సృష్టిస్తున్నారు

# ఇలాంటివి చేస్తారని ఇంటర్వ్యూలకి రావాలంటేనే భయమేస్తుంది



నేషనల్ క్రష్ రష్మిక ఇటీవల 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకులను కన్నీరు పెట్టుకునేలా చేసింది.ఆమె నటనకు అమ్మాయిలతో పాటు సినీ సెలబ్రిటీలు సైతం ఫిదా అయిపోయారు. కానీ గత కొద్ది రోజులుగా ఆమెను నెటిజన్లు దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఇటీవల చేసిన కామెంట్స్ కాస్త వివాదాస్పదమవ్వగా.. అమ్మడుని ఆడేసుకుంటున్నారు. అసలేం జరిగిందంటే.. రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్ము టాక్ షోలో పాల్గొని పలు కామెంట్లు చేసింది. కానీ ఇందులో మరీ ముఖ్యంగా.. అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే ఆ బాధ వాళ్లకు తెలిసేది అని చెప్పింది. ఇక వాటిని కాస్త తప్పుగా అర్థం చేసుకున్న జనాలు ఫైర్ అవుతున్నారు. మగవాళ్లు ఎంత కష్టపడుతున్నారో చూడు.. కుటుంబాన్ని మొత్తం పోషించేది మగవారే అని మండిపడుతున్నారు. అలాంటిది మగవారిని చులకనగా మాట్లాడుతావా? అని తిడుతున్నారు. తాజాగా, ఈ విషయంపై రష్మిక స్పందిస్తూ.. "నేను అందుకే ఇంటర్వ్యూలకు రాను. ఒకవేళ వస్తే ఏదో ఒకటి అడుగుతారు. ఆ ప్రశ్నలకు నేను చెప్పిన సమాధానాలను తప్పుగా అర్థం చేసుకుని నా మీద ట్రోల్స్ చేస్తారు. ఇటీవల మగవారికి పీరియడ్స్ రావాలన్న ఉద్దేశం వేరు. కానీ వాళ్లు అర్థం చేసుకున్నది వేరే. నా కామెంట్స్‌ను కొందరు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఎలాంటి దురుద్దేశం లేదు. ఇలాంటివి చూసినప్పుడు ఇంటర్వ్యూలకు రావాలంటేనే భయం వేస్తోంది" అని చెప్పుకొచ్చింది. కాగా.. రష్మిక త్వరలో 'మైసా' అనే పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## ఎలాంటి సమాజంలో జీవిస్తున్నామో ఇప్పుడే అర్థమైంది

షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుని నటనపై ఆసక్తితో హీరోయిన్‌గా ఇండస్ట్రీలో కొనసాగుతోంది చాందినీ చౌదరి. 'కలర్ ఫొటో' చిత్రంలో వచ్చి మొదటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అప్పటినుంచి పలు చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమాతో బిజీగా ఉంది. ఈ మూవీ నేడు గ్రాండ్‌గా విడుదలై.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, చాందినీ చౌదరి సోషల్ మీడియా ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఓ కార్ షోరూం వద్ద కొందరు వీధి కుక్కలను పట్టుకుని తీసుకువెళుతున్నారు. అయితే ఆ కుక్కను బంధించి ట్రాలీలో ఎక్కిస్తున్న క్రమంలో దాన్ని కింద నుంచి పైకి విసురుతున్నట్లుగా ఉంది. అందులో పట్టకపోవడంతో కుక్క కిందపడిపోతుంది. బ్రతికి ఉన్న కుక్కను వస్తువులా ట్రీట్ చేస్తూ నిర్లక్ష్యంగా దాన్ని పైకి విసరడం చేస్తున్న వీడియోను షేర్ చేస్తూ ఫైర్ అయింది. "నోరులేని జీవాల పట్ల ఇంతటి అమానుషమా. అవి కూడా మనలాగే ప్రాణులనే విషయాన్ని చాలామంది మర్చిపోయారు. వాటిని అలా విసరడం ఎంత ఘోరమైన చర్య. వాటికి హాని కలుగుతుందనే కనీస ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారు. కనీసం జంతువుల పట్ల జాలీ, దయలేని సమాజంలో మనం జీవిస్తున్నాం అని ఈ సంఘటతో అర్థమైంది" అని రాసుకొచ్చింది. ఇక ఈ ఘటన విశాఖపట్నంలోని వరుణ్ మోటార్ ముందు జరిగినట్లు తెలపడంతో పాటు మున్సిపాలిటి అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

